ముందస్తు చర్యలతో తప్పిన ముంపు

డ్రైనేజీ పైప్‌లైన్ల పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక/ముషీరాబాద్, సెప్టెంబర్ 3: ఐదేండ్లుగా నియోజక వర్గ వ్యాప్తంగా పక్కా ప్రణాళికతో రూ.కోట్ల వ్యయంతో వరదనీటి పైప్‌లైన్ల పనులు ప్రక్షాళన చేయండతో అంబర్‌పేటలో ముంపు సమస్య తప్పిందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం గోల్నాక డివిజన్ శాంతినగర్‌లో స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్యతో కలిసి రూ.7ల క్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తోన్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం బస్తీలో కలి యతిరుగుతూ స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నియోజక వర్గవ్యాప్తంగా మౌలిక సదుపాయల కల్పనకు తాము అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. వరద నీటి పైప్‌లైన్లు, డ్రైనేజీ పైప్‌లైన్లు, రహదారుల ఆధునీకరణ, పార్కుల సుందరీకరణ, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు చేపట్టా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయ కులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో కార్పొరేటర్ పర్యటన

అంబర్‌పేట డివిజన్ ప్రేమ్‌నగర్, పటేల్‌నగర్ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్ పర్య టించారు. స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు.

వరద సహాయక చర్యలు చేపట్టాలి

ముషీరాబాద్ ఎమ్మెల్యే

వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు వెంటనే చేపట్టా లని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అధికారులను అదేశించారు. గుంతలమయంగా రోడ్లు, ముంపు ప్రాంతాల్లో ఇసుక మేటలు, పారిశుధ్య చర్యలు వేగంగా చేపట్టాలని సూచించారు. రాంనగర్ డివిజన్‌లోని వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. చెట్ల కొమ్మలను తొలగించి విద్యుత్ స్తంభాలు, వీధి దీపాల పునరుద్ధరించాలని, రోడ్ల పేరుకు బురద వెంటనే తొలగించాలని చూసించారు. ఈ కార్య


శాంతినగర్ లో కార్పొరేటర్ దూసరి లావణ్యతో కలిసి డ్రైనేజీ పైప్ లైన్ల పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

క్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముఠా జయసింహ, రావు లపాటి మోజస్, అయ్యద్ అస్లాం, శంకర్ పాల్గొన్నారు.

ప్రేమ్‌నగర్, పటేల్‌నగర్ తదితర ప్రాంతాల్లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్


రాంనగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

మహిళలు రాణించినప్పుడే దేశం అభివృద్ధి

బీసీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా జయంతిగౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య

కాచిగూడ,సెప్టెంబర్ 3: మహిళలు రాణించినప్పుడే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలుగా మట్టా జయంతిగౌడ్‌ను నియమిస్తూ ,నియామక పత్రాన్ని మంగళవారం ఆర్.కృష్ణయ్య అందజేశారు. ఈ కార్య క్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, కోట్ల శ్రీనివాస్, నందగోపాల్, నరేంద ర్‌గౌడ్, మంజు, సుజాత,వరలక్ష్మి, తది తరులు పాల్గొన్నారు.

మహిళల సమస్యలు పరిష్కరిస్తాం

మహిళల సమస్యలను పరిష్కరించడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు.మంగళవారం మెహిదీ పట్నం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద పలువురు మహిళలు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలు విన్నవిం చారు.మహిళలకు,పేదలకు తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ హామీ ఇచ్చారు.
– మెహిదీపట్నం సెప్టెంబర్ 3

ఎమ్మెల్యే హరీశ్‌రావుపై దాడి దారుణం

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నగేశ్

చిక్కడపల్లి,సెప్టెంబర్ 3: వరద బాధితు లను పరామర్శించడానికి ఖమ్మం జిల్లాకు వెళ్లిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు బృందంపై దాడిచే యడం దారుణం అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నగేశ్ ముదిరాజ్ అన్నా రు. దాడిని ఆయన ఖండించారు. వరద బాధితులకు సహాయం చేయడా నికి వెళ్లిన హరీశ్‌రావు బృందం పై తుమ్మల మనుషులు గుండాలుగా ప్రవర్తిస్తూ రాళ్ల దాడి చేయడంపై ధ్వజమెత్తారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పోలీ సులు సమక్షంలో దాడులకు పాల్పడడం అంటే పక్కా ప్రణాళికా బద్ధంగా దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. హరీశ్ రావు పర్యటనకు వచ్చిన స్పందనను చూసి ఓర్వలేక ఇలాంటి దాడులకు పాల్పడడంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభు త్వాన్ని అసహించుకుంటున్నారని హెద్దేవా చేశారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కాచిగూడ,సెప్టెంబర్ 3: సిజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు.మంగళవారం మౌలానా ఆజాద్‌నగర్‌లోని బస్తీ దవాఖానను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ డెంగ్యూ వ్యాధి వచ్చే అవకాశం ఉందని, ప్రజలు అప్రమ త్తంగా ఉంటూ, పరిసర ప్రాంతాలను ప్రజలు శుభ్రంగా ఉంచుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కౌశిక్,కీర్తి, మల్లికా ర్జున్, రవియాదవ్,సంతోశ్,ఓంప్రకాశ్,సురేశ్, వంశీ పాల్గొన్నారు.

బస్తీ దవాఖానలో వివరాలు తెలుసుకుంటున్న కాచిగూడ కార్పొరేటర్ ఉమారమేశ్ యాదవ్

దాడికి కాంగ్రెస్ ప్రభుత్వం

బాధ్యత వహించాలి

చిక్కడపల్లి: వరద బాధితులకు పరామర్శించడానికి, సంఘీ యం అందించడానికి వెళ్లిన మాజీ మంత్రులు హరీశ్ రావు, పువ్వాడ అజ య్, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్వర రెడ్డి వాహనాలపై దాడి చేయడం కాంగ్రెస్ అసహనానికి నిదర్శనం అని బీఆ ర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయ సింహ అన్నారు. మంగళవారం సాయంత్రం గాంధీ నగర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. దాడికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ప్రజలకు సాయం చేయడం చేత గాక, సహాయం చేస్తున్న వాళ్లను చూసి ఓర్వలేక ఈ దాడికి తెగబడ్డారని మండిపడ్డారు.

గణేష్ మండపాల వద్ద ఇబ్బందులు లేకుండా చూడండి

అధికారుల సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి

అంబర్‌పేట, సెప్టెంబర్ 3: రా బోవు వినాయక నవరాత్రులను పురస్కరించుకొని బాగ్‌అంబర్ పేట డివిజన్‌లోని పలు ప్రాంతా ల్లో గణేష్ మండపాల నిర్వాహ కులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కార్పొరే టర్ బి.పద్మావెంకటరెడ్డి అన్నారు. డివిజన్‌లోని భరత్‌న గర్ కమ్యూనిటీహాల్‌లో జీహెచ్ఎంసీ అధ్వ ర్యంలో వాటర్‌వర్క్స్, ఎలక్ట్రిసిటి, హార్టికల్చర్, ఇంజినీరింగ్, శానిటేషన్ తదితర విభాగాల అధికారులతో సమావేశం నిర్వ హించారు. దీనికి డీసీ మారుతీ దివాకర్, ఏఎంఓహెచ్ డా.హేమలత, వాటర్‌వర్క్స్ మేనేజర్ మాజీద్, స్టీల్ లైట్ ఏఈ సౌమ్య, హార్టికల్చర్ సూపర్‌వైజర్ శ్రీధర్ తదితరులు హాజరయ్యారు. ఆయా విభాగాల అధికా రులు, సిబ్బంది వినాయక చవితికి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, సీని యర్ నాయకులు బి.వెంకటరెడ్డి, శ్రీరా ములు ముదిరాజ్, టి. రమేష్, జె.బాల్ రాజు, మిర్యాల శ్రీనివాస్, గోవిందు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

మండపాల నిర్వాహకులు దరఖాస్తు చేసుకోవాలి

ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్‌రావు

అంబర్‌పేట, సెప్టెంబర్ 3 : నల్ల కుంట పోలీస్‌స్టేషన్ పరిధిలో గణేష్‌లను ప్రతిష్టించే మండ పాల నిర్వాహకులు తప్పని సరిగా దరఖాస్తు చేసుకోవా లని ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్ రావు తెలిపారు. పోలీస్‌స్టేష న్‌లో దరఖాస్తులు ఉన్నాయని, వాటికి కావాల్సిన పత్రాలను జతచేసి సమర్పించాలన్నారు. పోలీసులకు సమాచారం ఉండడం కోసం, ఆయా మండ పాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు కోసం మండపా లను ఏర్పా టు చేసే నిర్వాహ కులు తమ అసోసియేషన్, సంఘం పేరుతో దరఖాస్తు చేయాలన్నారు. గణేష్ నవ రాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు నిర్వాహకులం దరూ పోలీసులకు సహకరిం చాలని కోరారు.

గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో సిబ్బందిని పెంచడానికి కృషి

గోల్కొండ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రావుతో మాట్లాడుతున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్

మెహిదీపట్నం సెప్టెంబర్ 3: ప్రజ లకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి వైద్యాధికారులు కృషి చేయాలని కార్వాన్ నియోజక వర్గం ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొ హినుద్దీన్ అన్నారు.మంగళవారం గోల్కొండ ఏరియా ఆస్పత్రి సూప రింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రావు ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ టోలీ చౌకీలోని కార్యాలయంలో కలిసి ఆస్పత్రిలో సిబ్బంది కొరత వివరిం చారు.దీనికి స్పందించిన ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ మాట్లాడుతూ సిబ్బందిని పెంచడానికి కృషి చేస్తా మని,ఆస్పత్రిలో అందరికీ మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

అనుమానాస్పదంగా వ్యాపారి మృతి

కాచిగూడ,సెప్టెంబర్ 3: అనుమానాస్పదంగా ఇంట్లో వ్యాపారి మృతి చెందిన ఘటన కాచి గూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై హెచ్.నరేశ్ కథనం ప్రకారం తిలక్‌నగర్‌కు చెందిన మోహన్(31)వ్యాపారి. మంగళవారం ఇంట్లో కళ్ళు తిరిగి, బీపీ డౌన్ కావడంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. భార్య మమత ఫిర్యాదు మేరకు కాచిగూడ పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనపర్చుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కేసును కాచిగూడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కార్వాన్‌లో అభివృద్ధి పనులకు రూ.4 కోట్ల నిధులు

జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలితో అభివృద్ధి పనులపై చర్చిస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్

మెహిదీపట్నం, సెప్టెంబర్: కార్వాన్ నియోజకవర్గం అభి వృద్ధి కోసం తన శాయశక్తులా కృషి చేస్తున్నట్లు కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయిను ద్దీన్ పేర్కొన్నారు. కార్వాన్ నియోజకవర్గంలో నిలిచిపో యిన అభివృద్ధి పనుల విష యమై ఆయన జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలికి సమ స్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌసర్ మాట్లాడుతూ నిధులు విడు దల చేయకపోవడం వల్ల పలు అభివృద్ధి పనులు ఆగిపోయినట్లు వివరించారు. వెంటనే నిధులు విడుదల చేయాలని కోర డంతో స్పందించిన ఆమ్రపాలి కార్వాన్ నియోజకవర్గం అభివృద్ధి పనుల కోసం రూ.4 కోట్ల నిధులు విడుదల చేస్తూ ఉత్త ర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలి

రౌడీ షీటర్ల కౌన్సెలింగ్ కార్యక్రమంలో సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ జి. చంద్రమోహన్

మెహిదీపట్నం, సెప్టెంబర్ 3 : రానున్న వినాయకచ వితి, మిలాద్ ఉన్ నబి పండుగలను పురస్కరిం చుకొని శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించడం జరుగు తుందని, చట్టాన్ని అతిక్ర మించే వారిని ఉపేక్షించే ప్రసక్తి లేదని సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ జి. చంద్రమోహన్ పేర్కొన్నారు. సౌత్ వెస్ట్ జోన్ పరిధిలోని 14 మంది రౌడీ షీటర్లకు ఆసిఫ్‌నగర్‌లోని ఫంక్షన్ హాల్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ చంద్రమోహన్ మాట్లాడుతూ చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ ఆ మేరకు చట్టం పరిధిలో నడుచుకోవాలని సూచిం చారు. పండుగల నేపథ్యంలో ఎలాంటి వివాదాలు, గొడవలకు పోవద్దని రౌడీ షీట ర్లకు సూచించారు. సమాజం పట్ల బాధ్య తతో ఉండాలని ఎవరైనా వివాదాలు సృష్టించాలని చూస్తే వదిలే ప్రసక్తే లేద న్నారు.
ఈ సమావేశంలో ఏసీపీలు వెంకట్‌రెడ్డి, మునావర్, ఫయాజ్‌తో పాటు పలువురు సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న డా.ఎన్.గౌతంరావు

అంబర్‌పేట, సెప్టెంబర్ 3: పిల్లల్లో భక్తిభా వాలు పెంపొందించే విధంగా గణేష్ నవ రాత్రి పూజలు నిర్వహించుకోవాలని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు అన్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బాగ్‌అంబర్‌పేట డివి జన్ గణేష్ మండపాల నిర్వాహకుల సమా వేశం డివిజన్ కన్వీనర్ చుక్క జగన్ అధ్యక్ష తన రామకృష్ణనగర్ కమ్యూనిటీహాల్‌లో జరి గింది. దీనికి గౌతంరావు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అంబర్‌పేట నియోజకవర్గం కన్వీనర్ జి.ఆనంద్‌గౌడ్‌లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల ద్వారా హిందువుల ఐక్యతను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అసెంబ్లీ కో–కన్వీనర్లు పి.గోవర్ధన్‌రెడ్డి, డా. పుట్ట పాండు రంగయ్య, జి.మల్లేష్, అచ్చిని రమేష్, ఎం.మధుసూధన్, మంగి శివకుమార్, ఎం.మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫిజికల్ డైరెక్టర్స్, లైబ్రేరియన్లకు అవకాశం కల్పించాలి

కాచిగూడ,సెప్టెంబర్ 3: బెస్ట్ టీచర్ల అవార్డులలో ప్రభుత్వ జూనియర్ కళా శాల ఫిజికల్ డైరెక్టర్స్, లైబ్రేరియన్లకు అవకాశం కల్పించాలని తెలంగాణ జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మయ్య గంగపుత్ర ఆరోపించారు. మంగళవారం కాచిగూడలో విలేకరు లతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 20 ఏండ్లుగా ఫిజికల్ డైరె క్టర్స్, లైబ్రేరియన్లగా పనిచేస్తున్నా రని,వారి సేవలను గుర్తించి బెస్ట్ టీచర్ల అవార్డుల జాబితాలో అవకాశం కల్పిం చాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎం.పర్వతాలుగౌడ్,తదిత రులు పాల్గొన్నారు.

జలమండలి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మయాంక్ మిత్తల్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు

అబిడ్స్, సెప్టెంబర్ 3: జలమండలి ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మయాంక్ మిత్తల్‌ను యూనియన్ ప్రతినిధులు కలిసి ఉద్యోగుల సమస్యలను సానుభూతితో సానుకూలంగా పరిష్కరించా లని కోరారు. వాటర్ వర్క్స్ ఎంప్లా యీస్ యూనియన్ అధ్యక్షుడు జి రాంబాబు యాదవ్, వర్కింగ్ ప్రెసి డెంట్ జి లక్ష్మీనారాయణలు జలమం డలి ప్రధాన కార్యాలయంలో ఈడీ మయాంక్ మిత్తల్‌ను కలిసి పుష్పగు చ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలి పారు. ఈడీని కలిసిన వారిలో సీహెచ్ జంగయ్య, కొమురయ్య, షబ్బీర్ రాజ్ కుమార్, అంజయ్య, లక్ష్మణ్, వినయ్, శంకర్, ప్రేమ్, మల్లేష్, యాదగిరి తది తరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలి

చిక్కడపల్లి,సెప్టెంబర్ 3 : పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను ప్రతి ఒక్కరూ ప్రతిష్ఠించి పూజించాలని ఆది లీల ఫౌండేషన్ నేషనల్ జనరల్ సెక్ర టరీ శ్రీవాణి చందల్ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టితో తయారు చేసిన విగ్రహాలను వినియోగిస్తే పర్యావరణానికి ఎలాంటి విఘాతం కలగదన్నారు.

ప్రశాంతంగా వినాయక చవితి, నిమజ్జనం జరుపుకోవాలి

సెంట్రల్ జోన్ మండప నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తున్న సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాంష్ యాదవ్

అబిడ్స్, సెప్టెంబర్ 3: వినాయక చవితి, నిమజ్జనోత్సవాన్ని శాంతి యుతంగా జరుపుకోవాలని సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాంష్ యాదవ్ కోరారు. సెంట్రల్ జోన్ పరిధిలోని వినాయక మండప నిర్వాహకులతో నాంపల్లిలోని రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్‌లో సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ వినా యక మండపాల వద్ద ముందు జాగ్రత్తలు, భద్రత, సెక్యూరిటీ ఏర్పాట్ల గురించి వివరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు పాటు పడడంతో పాటు శాంతియుతంగా ఉత్సవాలను జరుపుకోవాల న్నారు. మండప నిర్వాహకులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు ఫారా లను దరఖాస్తు చేసుకోవాలని, అదే విధంగా మండపాల వద్ద సీసీ కెమె రాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఈ సందర్భంగా మండప నిర్వా హకులు చెప్పిన విషయాలను ఆయన నోట్ చేసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులతో పాటు సెంట్రల్ జోన్ అదనపు డీసీపీ ఆనంద్, అబిడ్స్ ఏసీపీ చంద్రశేఖర్, సైఫాబాద్ ఏసీపీ సంజయ్ కుమార్, చిక్కడ పల్లి ఏసీపీ రమేష్ కుమార్, గాంధీ నగర్ ఏసీపీ మొగు లయ్య, వివిధ పోలీస్ స్టేషన్‌ల ఇన్‌స్పెర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

నేను సైతంలో.. భాగస్వాములు కావాలి

–ఈస్ట్‌జోన్ డీసీ పీ డాక్టర్ బి బాలస్వామి

బడిచౌడీలోని అవినాష్ కాలేజీలో సీసీటీవీ కెమెరాలను ప్రారంభి చిన అనంతరం మాట్లాడుతున్న ఈస్ట్‌జోన్ డీసీ పీ డాక్టర్ బి బాలస్వామి,ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ జే నర్సయ్య తదితరులు

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 3: వ్యాపార సముదాయాలతో పాటు పరి సరాలలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడంతో నేరాలను అరికట్టడానికి దోహదం చేస్తుందని ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బి బాల స్వామి పేర్కొన్నారు.ఈ మేరకు మంగళవారం సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో బడిచౌడీలోని అవినాష్ కళాశాలలో నేను సైతం కార్య క్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చే సిన ఆయన ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ జే నర్సయ్య,అవినాష్ కాలేజీ ఓఎస్‌డీ కపిల్,ప్రిన్సిపాల్ జ్యోతి ద్వివేది,సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారిలతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆస్తులను రక్షించుకోవడంతో భద్రతను పెపొందించుకోవచ్చనే నగర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నేను సైతం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా అవినాష్ కళాశాల ముందుకు వచ్చి తాము సైతం అంటూ 85 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమ లో సుల్తాన్‌బజార్ ఎస్ఐలు మధుసూదన్,అంకం నరేష్,శ్వేతతో పాటు పోలీస్ సిబ్బంది,కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాల కోసం కృషి

మీడియా అకామీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సొసైటీ సభ్యులు

చిక్కడపల్లి,సెప్టెంబర్ 3 : అర్హులైన జర్నలిస్టు లందరికీ ఇండ్ల స్థలాల కోసం కృషి చేస్తా అని తెలంగాణ మీడియా అకామీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గ్రేటర్ హైదారా బాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీని వాస్‌తో పాటు పలువురు ప్రతినిధులు మంగళవారం మీడియా అకామీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ గ్రేటర్ హైదారాబాద్ పరిధిలో వివిధ ప్రతికలు, చానెళ్లలో పని చేస్తున్న సీనియర్ జర్నలిస్టు లకు చాలా ఏండ్లుగా స్థలాల కోసం ఎదురు చూస్తున్నారని వివరించారు.అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో కొత్త పాలసీ రూపకల్పన ద్వారా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు.

వినాయక విగ్రహానికి భూమి పూజ

కాచిగూడ,సెప్టెంబర్ 3: నగరంలో గణేష్ ఉత్సవాలను ప్రజలు కుల,మతాలకు అతీతంగా ఐక్యమత్యంతో అంగరంగ వైభవంగా జరుపుకుంటారని కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమే శ్‌యాదవ్ అన్నారు. నింబోలిఅడ్డా గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నింబోలిఅడ్డాలో ప్రతి ష్టాపించే 15 అడుగుల మట్టి వినాయక విగ్రహానికి కాచిగూడ కార్పొరేటర్ భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో కన్నెరమేశ్‌యాదవ్,కేసరినర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ వారసత్వాన్ని

కొనసాగిద్దాం

చిక్కడపల్లి,సెప్టెంబర్ 3 : ప్రంచానికే తెలం గాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నేర్పిన వీరనారి చిట్యాల ఐలమ్మ ఆశయా లను ముందుకు కొనసాగిద్దాం అని పలు వురు వక్తలు అన్నారు. చిట్యాల ఐలమ్మ ప్రజా సంక్షేమ సంఘం ఆవిర్భావ సమా వేశం మంగళవార సుందరయ్య విజ్ఞానకేం ద్రంలో నిర్వహించారు. సంఘం వ్యవస్థా పక అధ్యక్షుడు ఐలమ్మ మనవడు చిట్యాల రామచంద్రం, అధ్యక్షురాలు చిట్యాల శ్వేత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశా నికి ప్రొఫెసర్ ప్రభంజన యాదవ్, సీని యర్ జర్నలిస్టు పాశం యాదగిరి, జంపన్న, టీపీఎన్‌కే అధ్యక్ష డు భూపతి వెంకటేశ్వర్లు, సంఘం ఉపాధ్యక్షుడు రాచ మల్ల ఎల్లేశ్, సంపత్, సుంకేటి పోసెట్టి, కోడూరు ఉపేందర్, ఏనుగంటి కృష్ణ, చిట్యాల సంపత్ పాల్గొన్నారు.

ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు

ఆత్మ నిర్భర్ భారత్‌ను

ముందుకు తీసుకెళ్దాం

లబ్ధిదారులకు సరిఫికెట్లను ప్రదానం చేస్తున్న ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ చైర్మన్ మనోజ్‌కుమార్

అబిడ్స్, సెప్టెంబర్ 3: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన ఆత్మ నిర్భర్ భారత్‌ను మరింత ముందుకు తీసుకు వెళ్లే దిశగా అడుగు వేస్తున్నామని ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ చైర్మన్ మనోజ్‌కుమార్ పేర్కొన్నారు. ముచింత ల్‌లో 300 మంది కుమ్మరులకు ఆయన పాటర్ వీల్స్, శిక్షణా సర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ ఆత్మ నిర్భర్, విక్షిత్ భారత్ ప్రచారంలో గ్రామీణ కళాకారులు అంతర్భాగంగా మారుతున్నారన్నారు. తెలంగాణలో క్విక్ యొక్క గ్రామోద్యోగ్ వికాస్ యోజన విజయాన్ని ఆయన వివరిం చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి క్విక్ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి దోహద పడే విధంగా మార్జిన్ మని సబ్సి డీని రూ.639.97 కోట్లు విడుదల చేయడం జరిగిందని వివరించారు.

కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలుచేయాలి

క్రాచిగూడ,సెప్టెంబర్ 3: తెలంగాణలో నిర్వహించే సర్పంచ